క్లుప్తంగా

భట్టిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



బోనకల్: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను మండలంలోని రాపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లోని ప్రజాభవన్‌లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సమస్యలను భట్టి దృష్టికి తీసుకెళ్లారు. రాపల్లె, బ్రాహ్మణపల్లి నుంచి గన్నవరం వరకు బీటీ రహదారిని నిర్మించాలని కోరారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

దీపాదాస్ మున్షీని కలిసిన రంగారావు



దీపాదాస్ మున్షీతో వైరా కాంగ్రెస్ నాయకులు

వైరా/కొణిజర్ల: టీపీసీసీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీని.. టీపీసీసీ కార్యదర్శి క్యాంపెయిన్ కమిటీ కో–కన్వీనర్ కట్ల రంగారావు, కొణిజర్ల కాంగ్రెస్ నాయకులు గురువారం కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి ఇంటిలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆమెను శాలువాతో సత్కరించి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, ధరావత్ రవికుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సూరంపల్లి రామారావు, సూపర్ జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ కొణతం ఉమాశంకర్ పాల్గొన్నారు.

తారు పోశారు..



రోడ్డుపై తారు పోసిన దృశ్యం

వైరా: ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పై రెండు నెలలుగా ఏర్పడిన గుంతను నేషనల్ హైవేస్ అధికారులు పట్టించుకోకపోవడంతో వైరా రింగ్‌రోడ్డు సెంటర్లో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గత నెల 12న కంకర తేలిన రోడ్డు అనే శీర్షకతో సాక్షి కథనం ప్రచురించగా అధికారులు స్పందించి జాతీయ రహదారిపై తారు పోసి ఇబ్బందులు లేకుండా చేశారు.

సత్కారం

సత్తుపల్లిరూరల్: ఇటీవల జరిగిన సింగరేణి మైనింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడిగా జేవీఆర్ ఓసీ పీఓ ఎస్.వెంకటాచారి ఎన్నికయ్యారు. సత్తుపల్లిలోని సృజనా సాహితీ సమాఖ్య, లైవ్ స్వచ్ఛంద సంస్థ, విశ్వశాంతి విద్యాలయం ఆధ్వర్యాన వెంకటాచారిని ఘనంగా సత్కరించారు. భగవద్గీత పుస్తకాలను బహుమతిగా అందించారు. స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జి.రామకృష్ణ, బి.మధుసూదన్‌రాజు, ఆర్.శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ, నాయుడు వెంకటేశ్వరరావు, పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిస్ట్ కళాశాలలో వర్క్‌షాప్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ విభాగం ఆధ్వర్యాన మూడురోజుల వర్క్‌షాపును గురువారం పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు డాక్టర్ టి.బ్రహ్మానందరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ వర్క్‌షాపును ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ ప్రారంభించారు. హెచ్‌ఓడి రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో అభివృద్ధి పనులకు సర్పంచ్ వల్లూరి వరలక్ష్మి, ఎంపీటీసీ ఆదినారాయణ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.15 లక్షల నిధులు, జనరల్ ఫండ్స్ నుంచి రూ.5.50 లక్షలు మొత్తం రూ.20.50 లక్షలు మంజూరు కాగా.. కమలాపురంలో పల్లెదావఖానా, ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీలతో పాటు బీసీ కాలనీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవసాని వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ వనం ప్రదీప్తచక్రవర్తి, వార్డు మెంబర్‌లు అంజయ్య, వల్లబి పీహెచ్‌సీ వైద్యాధికారి ధర్మేందర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అల్పాహారం వితరణ

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అదనపు క్లాసులలో అల్పాహారాన్ని గ్రామానికి చెందిన దాతలు ముక్కర సందీప్‌రెడ్డి, యడ్లపల్లి భరత్ వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల హెచ్‌ఎం మురళీమోహన్‌రావు, ఉపాధ్యాయులు అభినందించారు. మాజీ ఉప సర్పంచ్ వెంకట్రావమ్మ, కాంగ్రెస్ నాయకులు జమలయ్య, అశోక్‌రెడ్డి, బాబురావు, సాయి పాల్గొన్నారు.

ఆస్తిపన్ను అంతంతే..

- ఎన్నికలు, ప్రజాపాలనతో ఉద్యోగుల బిజీ
- పన్నుల సేకరణకు ఆటంకాలు



సత్తుపల్లిలో ఆస్తి పన్నులు వసూళ్లు చేస్తున్న మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది(ఫైల్)



ముని్సపల్ కార్యాలయం

మున్సిపాలిటీ	అసెస్‌మెంట్లు	డిమాండ్	బకాయిలు
సత్తుపల్లి	9564	రూ.4.31 కోట్లు	రూ.1.92 కోట్లు
వైరా	7021	రూ.3.17 కోట్లు	రూ.2.24 కోట్లు
మధిర	8521	రూ.2.82 కోట్లు	రూ.1.62 కోట్లు

సత్తుపల్లిటౌన్: మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల సేకరణపై అధికారులు దృష్టి సారించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగియనుంది. అయితే గతేడాదితో పోల్చితే ఈ ఏడాది పన్నుల వసూళ్లు మందగించాయి. మార్చిలోపు లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. సత్తుపల్లిలో ఇప్పటి వరకు రూ.2.39 కోట్లు, వైరాలో రూ.93 లక్షలు, మధిరలో రూ.1.20 కోట్లు మాత్రమే ఆస్తి పన్నులు వసూళ్లు అయ్యాయి. సత్తుపల్లి, మధిర, వైరా మున్సిపాల్టీలలో ఆస్తి పన్ను వసూళ్లపై యంత్రాంగమంతా నిమగ్నమైంది.

పన్ను వసూళ్లపై ప్రభావం..

మున్సిపాలిటీల్లోని బిల్‌కలెక్టర్లు, రెవెన్యూ యంత్రాంగమంతా గడిచిన రెండు నెలలుగా శాసనసభ ఎన్నికలు, ప్రజాపాలన కార్యక్రమాలతో బీజీబీజీ అయ్యారు. దీంతో ఆస్తి పన్ను వసూళ్లపై ప్రభావం పడింది. ఎన్నికలు ముగిశాక ప్రజాపాలన సభల నిర్వహణ, దరఖాస్తుల ఆన్‌లైన్ పనుల్లో మునిగిపోయారు. అంతంత మాత్రంగానే పన్నులు వసూళ్లు కావటంతో లక్ష్యాన్ని చేరుకునేందుకు మున్సిపాలిటీలు పల్టీలు కొడుతున్నాయి.

ఇంకా రెండు నెలలే..

ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుంది. ఈ రెండు నెలల్లోనైనా లక్ష్యాన్ని చేరుకునేందుకు మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఏటా ప్రైవేట్ ఆస్తుల పన్నులు వసూలు అవుతున్నా.. ప్రభుత్వ కార్యాలయాలవి మాత్రం ఏటేటా పెరిగిపోతున్నాయి. గతేడాది ఎర్లిబర్డ్ పథకం కింద 5శాతం అవకాశం ఇచ్చినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతో తక్కువ సమయం ఉండటంతో బిల్‌కలెక్టర్లు రెవెన్యూ లక్ష్యం కోసం శ్రమిస్తున్నారు.

వడ్డీ పడుద్ది..

మార్చి 31లోగా పన్ను చెల్లించే వారికి ఎటువంటి వడ్డీలు ఉండవు. ఆ తర్వాత రెండుశాతం చొప్పున అసలు పన్నుపై వడ్డీ విధిస్తారు. ఏప్రిల్ మాసంలో ఎర్లిబర్డ్ పథకం కింద ముందస్తుగా పన్ను చెల్లించిన వారికి ఐదుశాతం రాయితీ ఇస్తారు. ఈ పథకానికి ఆస్తిపన్ను బకాయిలు లేనివారే అర్హులుగా ఉంటారు. ఈ నేపథ్యంలో యంత్రాంగం ఆస్తి పన్నులు వసూళ్లు ముమ్మరం చేశారు.

పన్నులు చెల్లించి సహకరించండి..



ఆస్తిపన్ను వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం పన్ను వసూళ్లపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి. ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి లక్ష్యాన్ని చేరేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

– కె.సుజాత, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

విద్యార్థుల ఇంటర్నల్ మార్కులు పరిశీలన



కొణిజర్ల: పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న బృందం

కొణిజర్ల: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పది విద్యార్థుల అంతర్గత మూల్యాంకన పరిశీలన గురువారం ప్రారంభమయ్యింది. ప్రధానోపాధ్యాయులు పమ్మి శివన్నారాయణ, కె.లక్ష్మీనారాయణ, కె.మార్కుల నేతృత్వంలో మూడు బృందాల సభ్యులు మండలంలోని పెద్దగోపతి, కస్తూర్బా బాలికల విద్యాలయం, తుమ్మలపల్లి, తనికెళ్ల, మైనార్టీ పాఠశాల తనికెళ్ల, గుబ్బగుర్తి, సింగరాయపాలెం, కార్తీక్ విద్యాలయం పల్లిపాడులో.. విద్యార్థుల ఫార్మాటివ్ అసెస్‌మెంట్ రికార్డులు మార్కులు ఇచ్చిన విధానాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, వివిధ సబ్జెక్ట్‌ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పది విద్యార్థుల ఫార్మేటీవ్ అసైన్‌మెంట్ రికార్డులను గురువారం ఎంఈఓ బి.రాములు పర్యవేక్షణలో మండల విద్యానోడల్ అధికారి నక్కా రాజేశ్వరరావు తనిఖీ చేశారు. తెలుగు, హిందీ సబ్జెక్కుల రికార్డులను హరిలాల్, ఇంగ్లీష్, బయాలజీ సబ్జెక్టులను శ్రీనివాసరెడ్డి, ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులను జె.మురళీమోహన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, శంకర్ పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సుగా మౌనిక

తల్లాడ: మండలంలోని మల్లూర్‌తండా గ్రామానికి చెందిన శంకర్, చిన్నిల కుమార్తె మౌనిక తెలంగాణ ప్రభుత్వం స్టాఫ్‌నర్సు ఉద్యోగం సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. దీంతో ఆమె ఉద్యోగ నియామకపత్రం అందజేసింది. మౌనిక ఓపెన్ కేటగిరిలో 108వ ర్యాంక్ సాధించి ఉద్యోగం పొందింది. తండ్రి శంకర్ లారీ డ్రైవర్, తల్లి వ్యవసాయ కూలి. చిన్ననాటి నుంచి కష్టపడి చదివి ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో విద్యనభ్యసించి స్టాఫ్ నర్సు ఉద్యోగం సాధిండంతో ఆమెను గురువారం పలువురు అభినందించారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

బోనకల్: మండలంలోని కలకోట దళితవాడలో అక్రమంగా ఇళ్ల స్థలాలను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ తెలిపారు. సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ పున్నం చందర్‌కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో దళితులకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు కొంతమంది ఆక్రమించుకుని తప్పుడు పత్రాలు సృష్టించి సామాన్యులను వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలోని ఇళ్ల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకుని దళితుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకిన కిషన్, నాయకులు మాతంగి జనార్దన్‌రావు, రాములు, యంగల కృష్ణ, సంతోషం, తదితరులు పాల్గొన్నారు.

బీమాతో కుటుంబాలకు భరోసా



రూ.20లక్షల బీమా చెక్కును అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ వేణు

సత్తుపల్లిటౌన్: చిన్నపాటి బీమాతో కుటుంబాలకు భరోసా లభిస్తుందని సత్తుపల్లి ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంక్ మేనేజర్ బైరి వేణు అన్నారు. గురువారం బ్యాంక్‌లో జరిగిన కార్యక్రమంలో రేజర్ల గ్రామానికి చెందిన సీహెచ్ వెంకన్న రూ.1,000ల ఇన్సూరెన్స్‌తో బీమా చేయించి బ్యాంకు ఖాతా ఉండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల బీమా చెక్కును బ్యాంక్ మేనేజర్ అందించారు. అదే విధంగా తుంబూరు గ్రామానికి చెందిన వేల్పుల ప్రసాద్ పొలంలో పాము కాటుతో మృతి చెందాడు. మృతుడు ఇదే బ్యాంక్‌లో రూ.500లతో ఇన్సూరెన్స్ ఉండటంతో అతని భార్య ధనలక్ష్మికి రూ.10లక్షలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ వేణు మాట్లాడుతూ.. ఏడాదికి రూ.1,456లు ఇన్సూరెన్స్ చెల్లించినట్లెతై రూ.24 లక్షల ప్రమాద బీమా, ఇతర కారణాలతో మృతి చెందినట్లెతై రూ.2 లక్షలు బీమా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ అధికారి రాజా చంద్రమోహన్, చల్లగుండ్ల వాసంతి, జక్కుల కుమారి పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



మధిర: సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

మధిర/ఎర్రుపాలెం: ఈ నెల 16న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక మానవ వనరుల కేంద్రంలో గురువారం ఎంఈఓ వై.ప్రభాకర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. 'మధ్యాహ్న' కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, గ్యాస్ సబ్సిడీతో ఇవ్వాలని తెలిపారు. వినతి అందించిన వారిలో సీఐటీయూ నాయకులు పడకంటి మురళి, కృష్ణకుమారి, చిన్ని, ధనలక్ష్మి, భారతి, రమాదేవి, కనకదుర్గ, బేగం, లక్ష్మి, నర్మద పాల్గొన్నారు. అదే విధంగా ఎర్రుపాలెంలోని సీపీఎం కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు దేశవ్యాప్త సమగ్ర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, గొల్లపూడి కోటేశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జోగయ్య, వెంకట్రామయ్య, వృత్తి సంఘం నాయకులు దూదిగం బసవయ్య, ఆశా కార్యకర్తల సంఘం మండల కార్యదర్శి నండ్రు సుధారాణి, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల నాయకురాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల/ఏన్కూరు: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ అఖిల భారత కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ఎస్‌కె లాల్‌మియా తెలిపారు. గురువారం కొణిజర్ల, ఏన్కూరులో నిర్వహించిన వివిధ ప్రజా సంఘాల నాయకుల సమావేశాల్లో వారు పాల్గొని పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు గడిచినా ఇప్పటి వరకు రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం అప్పారావు, చెరుకుమల్లి కుటుంబరావు, షేక్ ఖాసీమ్, కొమ్మిన్ని వెంకయ్య, రాంబాబు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి కొండె వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నర్సింహారావు, భాస్కర్, పుణ్యం గోపాల్, సమ్మయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కొణిజర్ల: మాట్లాడుతున్న తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సత్తుపల్లి: సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన కార్మికులను కలిసి మాట్లాడారు. కార్మికులపట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని దుయ్యబట్టారు. ఆయా కుటుంబాల పోషణ గడవటం కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రవి, కుమారి, శ్రీను, పద్మ, రాజేశ్వరి, ప్రశాంత్, కృష్ణవేణి పాల్గొన్నారు.

నిరుపేదలకు రగ్గులు పంపిణీ

సత్తుపల్లి: సుధాహెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి గురువారం సత్తుపల్లి మండలం చెరుకుపల్లిలోని నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చలిగాలుల తీవ్రత పెరిగినందున వృద్ధులు తట్టుకోలేక పోతుండటంతో చలించిపోయి రగ్గులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

'బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపండి'

బోనకల్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. మండలంలోని పెద్దబీరవల్లి గ్రామంలో మాజీసర్పంచ్, సీపీఎం నాయకురాలు తాళ్లూరి దుర్గమ్మ సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్యాణపు వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల నాయకులు యనమద్ది సత్యనారాయణ, పెద్దప్రోలు కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

వేంసూరు: గులాబీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ సీనియర్ నాయకులు దుగ్గి అప్పిరెడ్డి, చల్లా అప్పిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మొద్దులగూడెంలో నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుల సన్మాన సభలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో దొడ్డపునేని కృష్ణయ్య, పార్టీ మండలకార్యదర్శి తుమ్మూరు చంద్రమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూదిరాజు శ్రీనివాస్, గిరిజనమోర్చా అధ్యక్షులు సీతారాములు, మావూరి రఘునాధరెడ్డి, గొర్ల ప్రకర్‌రెడ్డి, బండి అప్పిరెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



కల్లూరు: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రగమయి అన్నారు. గురువారం కల్లూరు పట్టణంలోని విద్యానగర్ రోడ్‌లోని సీఎస్ఐ చర్చ్ గ్రౌండ్‌లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, కమిటీ సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్‌రావు, నారాయణవరపు శ్రీనివాసరావు, ఏనుగు సత్యంబాబు, ఉబ్బన గోపాలస్వామి, పావబత్తిని నగేష్, నోటి కృష్ణారెడ్డి, దామాల రాజు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు సేవలు మరువలేనివి..

తల్లాడ: గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు మరువలేనివని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తల్లాడలో గురువారం గ్రామ పంచాయతీ అదనపు భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మేజర్ పంచాయతీ సర్పంచ్ పాట్టేటి సంధ్యారాణి, వార్డు సభ్యులను సన్మానించారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలో గ్రామ దేవత దైతమ్మ గుడిలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై కొండల్‌రావు, ఈఓ ఉమా, కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి తులిశమ్మ, నాయకులు దగ్గుల నాగిరెడ్డి, పాట్టేటి జనార్దన్‌రెడ్డి, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దిరిశాల నరసింహారావు, డి.వీరారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, రఘు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



ముదిగొండ: గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చింతకాని/ముదిగొండ: చింతకాని మండలంలోని నాగిలిగొండ, రాఘవాపురం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ముదిగొండలోని కమలాపురంలో సర్పంచ్ వల్లూరి వరలక్ష్మి, ఉపసర్పంచ్ అవసాని వెంకన్న లను గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామప్రజలు సహకారంతోనే గ్రామాలను అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు చాట్ల సురేష్, కొండపర్తి గోవిందరావు, ఉపసర్పంచ్‌లు కొనకంచి మధుసూదన్‌రావు, సింగారపు సత్యనారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్‌కుమార్, తహసీల్దార్ రామారావులు, పాలేరు షుగర్స్ మాజీ చైర్మన్ వనం నరసింగరావు, ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ వనం బాబు, ఎస్సై నరేష్, ఏఓ రాధ, ఎంపీఓ సూర్యనారాయణ, ఏఈ విజయరాజు, కోఆప్షన్ మెంబర్ వాక వెంకటేశ్వరరెడ్డి,మాజీ ఎంపీటీసీ వల్లూరి భద్రారెడ్డిలు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాల గ్రామ పంచాయతీలో పదవీకాలం పూర్తి చేసిన సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, వార్డు సభ్యులను గురువారం గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పథకాలను కొనియాడారు. పంచాయతీ కార్యదర్శి రాము అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణయ్య, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

వేంసూరు: మండలంలోని రామన్నపాలెం సర్పంచ్ ఎస్‌కే నాగులమీరాకు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు గురువారం పూలమాలలు, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కాలనీ వాసులకు శ్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతుంటడంతో.. సర్పంచ్ సొంత నిధులతో శ్మశాన వాటికకు ఎకరం స్థలం కొనుగోలు చేసి ఇచ్చారు. ఇలా ఆయన సేవలను కొనియాడారు.

ఘనంగా రక్షణగిరి పుణ్యక్షేత్రం తిరునాళ్లు



అయ్యవారిగూడెంలో ఉత్సవాల పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఫాదర్ స్వీవప్ప

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెం గ్రామంలో రక్షణగిరి పుణ్యక్షేత్రం తిరునాళ్లు గురువారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను సీడీపీఐ (మేత్రాసన) డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ మేడికొండ స్వీవప్ప, పలువురు గురువులతో పతాక ఆవిష్కరణ చేసి లాంఛనంగా ప్రారంభించారు. రక్షణగిరి మేరిమాత స్వరూపంతో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఏసు ప్రభువు, మేరిమాతలను స్తుతిస్తూ ప్రార్థనలు చేశారు. ప్రభువు ఆశీస్సులు పొందాలంటే ప్రజలకు తగిన మేలు చేయాలని మేత్రాసన డైరెక్టర్ మేడికొండ స్వీవప్ప పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ సూరేపల్లి ఐజాక్ భక్తులకు సూచించారు. సర్వజనులకు రక్షణగిరి పుణ్యక్షేత్రం స్వర్గధామంగా ఉందన్నారు. క్రీస్తు గొప్పతనాన్ని సంఘస్తులకు వివరించారు. కేవలం ఏసుక్రీస్తు, మేరిమాతల నామంతో రక్షణ దొరుకుతుందన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసు గీతాలను ఆలపించారు. స్తుతి ఆరాధన, జపమాల, బైబిల్ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ తిరునాళ్లలో భీమవరం, అయ్యవారిగూడెం, మామునూరు, చొప్పకట్లపాలెం, బనిగండ్లపాడు గ్రామాల సంఘస్తులు, పలువురు చర్చిల ఫాదర్లు పాల్గొన్నారు.